


# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక



సంపుటి : 02 సంచిక : 11 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, బుధవారం.03 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4















# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 11 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, బుధవారం.03 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# విలువలతో కూడిన విద్య జీవితానికి మార్గదర్శి : నివాస్ న్యూస్ ఛానల్ ఎండీ డాక్టర్ ప్రకాష్ జాదవ్

## "విద్యా,జ్ఞానం దేశ అభివృద్ధికి దోహదం చేస్తుంది

**నివాస్ న్యూస్ ఖమ్మం**

విద్యా - జ్ఞానం ప్రతి వ్యక్తి జీవితానికి మార్గదర్శక శక్తి అని నివాస్ న్యూస్ చానెల్ ఎండీ / చైర్మన్ డాక్టర్ ప్రకాష్ జాదవ్ తెలిపారు.విద్యతో సమాజంలో అవగాహన, బాధ్యత,నైతికత వంటి విలువలు పెరుగుతాయని పేర్కొన్నారు. "విద్య అనేది కేవలం పాఠశాల చదువుకే పరిమితం కాదు. అది మన ఆలోచనలను, దృక్పథాన్ని, వ్యక్తిత్వాన్ని మార్చే శక్తి. జ్ఞానం ఉన్న వ్యక్తి ఎక్కడ ఉన్నాడో అక్కడ మార్పు తీసుకురాగలడు" అని డాక్టర్ జాదవ్ అన్నారు. నేటి ప్రపంచంలో, విద్య ఎప్పుడూ లేనంత ముఖ్యమైనదిగా మారింది. ఇది మార్పులకు అనుగుణంగా మారడానికి, సమస్యలను పరిష్కరించడానికి మరియు తెలివైన ఎంపికలు చేసుకోవడానికి మనకు సహాయపడుతుంది. విద్య ప్రజలను వివిధ ఉద్యోగాలకు సిద్ధం చేయడం ద్వారా ఆర్థిక వృద్ధిని కూడా నడిపిస్తుంది అందరికీ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం, సమాజం కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. "పిల్లలకు చిన్న వయసులోనే విద్యా - జ్ఞానం పట్ల ప్రేమను పెంపొందిస్తే, దేశ భవిష్యత్తు మరింత బలపడుతుంది," అని ఆయన స్పష్టం చేశారు. సమాజ అభివృద్ధికి, దేశ పురోగతికి విద్యా - జ్ఞానం శక్తివంతమైన అస్త్రమని, అది మనిషికి శాశ్వత సంపదగా నిలుస్తుందని డాక్టర్ జాదవ్ అన్నారు.



## దిల్లీ బయల్దేరిన సీఎం రేవంత్, డి.సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2**

హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరిన సీఎం, డిప్యూటీ సీఎం రేపు ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం

## గోవిందరావుపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ..

**మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నేతలు**

**మచ్చాపూర్,గోవిందరావుపేట, పస్రా,గాంధీనగర్,లక్ష్మీపురం గ్రామాల్లో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్**


**ములుగు నివాస్ న్యూస్**

డిసెంబర్ 2 గోవిందరావుపేట మండలంలో ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు పాలడుగుల వెంకటకృష్ణ ఆధ్వర్యంలోరాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క గారి సమక్షంలో పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ద్వారానే ప్రతి గ్రామం అభివృద్ధి సాధ్యం అని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు రానున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి గ్రామాభివృద్ధి కోసం సహకరించాలని పార్టీకి చేరిన వారందరికీ సముచిత స్థానం



కల్పిస్తామని హామీ ఇచ్చిన మంత్రి సీతక్క ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పిఏసిఎస్, చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి ఐ ఎన్ టి యు సి, ఇన్ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు,మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి , సీనియర్ నాయకులు కనతల నాగేశ్వర రావు గారు,యూత్ కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండెం శ్రీకాంత్ గారు మండల నాయకులు సీనియర్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష.



**అమరావతి నివాస్ న్యూస్ డిసెంబర్ 2**

విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరాకు సీఎం ఆదేశం. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు కుదుర్చుకోవాలని సీఎం చంద్రబాబు సూచన. రాష్ట్రంలో 'పీఎం-కుసుమ్' సహా సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలుకు సీఎం ఆదేశాలు. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగింపునకు సీఎం ఆదేశం. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం.

## న్యూఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ,



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2**

హెూంమంత్రి అనిత మరియు సహచర ఎంపీ లతో కలిసి భేటీ అయిన లిలోకసభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మొంథా తుపాను నష్టంపై నివేదికను అందజేసి మొంథా తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్

రాష్ట్రంలో అన్నిరంగాలకు కలిపి రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలియజేయడం జరిగింది.

## అమరావతిలో రెండో దశ సమీకరణకు ఉత్తర్వులు

అమరావతి బ్యూరో : రాష్ట్ర రాజధాని అమరావతిలో రెండోదశ భూ సమీకరణకు రంగం సిద్ధమైంది. 20.494 ఎకరాల భూమిని సమీకరించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ మంగళవారం జిఓ నెంబరు 252 విడుదల చేశారు. ఎపిసిఆర్‌డిఎ చట్టంలోని సెక్షన్ 55లోని సబ్‌సెక్షన్ 2 ప్రకారం సమీకరణ ప్రక్రియ చేపడుతున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. . మొత్తం ఏడు గ్రామాల పరిధిలో భూములు సమీకరించాలని సిఆర్‌డిఎ అథారిటీ తీర్మానం నెంబరు 556/2025 ప్రకారం నవంబరు 27న జరిగిన మంత్రివర్గ ఉపసంఘం తీసుకున్న నిర్ణయం మేరకు సమీకరణ చేపట్టే అధికారం సిఆర్‌డిఎ కమిషనర్‌కు అప్పగించారు. అయితే రెండోదశ సమీకరణలో గతంలో మాదిరి కాకుండా ఖచ్చితంగా వేలిముద్ర ఆధారంగా రైతుల నుండి సమీకరణ అనుమతి తీసుకోనున్నారు. దీనికి ఆధార్ నెంబరు ధృవీకరణ కూడా తప్పనిసరి చేశారు.


## కొనసాగుతోన్న వాయుగుండం

అమరావతి బ్యూరో : బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందని, దీని ప్రభావంతో బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. వాయుగుండం ప్రభావంతో తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఆ సంస్థ మంగళవారం వెల్లడించింది. కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం పలు ప్రాంతాల్లో వర్షపాతాలు నమోదయ్యాయి. తిరుపతి జిల్లా మల్లంలో 53.5 మిల్లీమీటర్లు, తడలో 50.7, చిత్తమూరులో 50.2, పూలతోటలో 33.5 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతాలు నమోదయ్యాయి.







## ఏ ఎన్ ఎం పూర్ణ కి ప్రోత్సాహక బహుమతి గా 3000 తన నెలసరి జీతం నుండి డాక్టర్ పోరిక రవీందర్ నాయక్ ఇవ్వడం జరిగింది



**వరంగల్ జిల్లా డిసెంబర్ 2 న్యూస్**

ఎన్ సి డి స్క్రీనింగ్ లో భాగంగా ఉత్తమ ప్రతిభ చాటిన పి హెచ్ సి పైడిపల్లిలోని బొల్లికుంట సబ్ సెంటర్ ఏ ఎన్ ఎం పూర్ణ కి జిల్లా ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డా.పోరిక రవీందర్ నాయక్ తన సాలరీ నుండి రూ.3000 పూర్ణ కి ప్రోత్సాహక బహుమతి గా ఇవ్వడం జరిగినది. ఇదే విధంగా మార్చి నెలాఖరులో ఎన్ సి డి స్క్రీనింగ్ విషయంలో ఎవరైతే ఉత్తమ ప్రతిభ కనబరుస్తారో వారికి ప్రోత్సాహక బహుమతులు తన స్వంత ఖర్చుతో ఇస్తానని డా.పోరిక రవీందర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్.జులైద్ ఖాన్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ తెలంగాణ దిష్టి వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్ నాయకులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2**

పవన్ కళ్యాణ్ ను గెలిపించడం వల్లనే గోదావరి జిల్లాలకు దిష్టి తగిలింది కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పవన్ కళ్యాణ్ ను తెలంగాణ నుండి తరిమి కొడతాము - కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పవన్ కళ్యాణ్ తల తిక్క మాటలు మానేయాలి, మైలేజ్ రావాలంటే పనులు చేసి చూపించు - కాంగ్రెస్ మంత్రి వాకిటి శ్రీహరి పవన్ కళ్యాణ్ అవకాశవాది లాగా, అనాలోచిత ప్రకటనలు చేస్తున్నాడు - కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్.

## నెల్లూరు జిల్లా బంద్ సక్సెస్

నెల్లూరు ప్రతినిధి : ప్రజాగాయకులు, సిపిఎం నాయకులు కె.పెంచలయ్య హత్యకు నిరసనగా మంగళవారం నెల్లూరు జిల్లా బంద్ విజయవంతమైంది. సిపిఎం ఇచ్చిన బంద్ పిలుపునకు నెల్లూరు నగరంతోపాటు, జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి భారీ మద్దతు లభించింది. దిత్వా తుపాను ప్రభావంతో జోరు వర్షం కురుస్తున్నా జిల్లా వ్యాప్తంగా వేలాదిగా ప్రజలు రోడ్డుపైకి వచ్చి బంద్‌లో పాల్గొన్నారు. సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ, ఆర్‌పిఐ, కాంగ్రెస్, బిఎస్‌పి, ఇసికెతోపాటు డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, ఎంఆర్‌పిఎస్, దళిత సంఘాలు, ప్రజా సంఘాలు బంద్ విజయవంతానికి కృషి చేశాయి. బంద్‌లో భాగంగా జోరు వర్షంలోనూ ర్యాలీలు నిర్వహించారు. టిడిపి, వైసిపి సంఘీభావం ప్రకటించాయి. దుకాణాలను వ్యాపారులు స్వచ్ఛందంగా మూసి బంద్‌కు మద్దతు తెలిపారు.




## జిల్లాలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సూచనలు

### ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న వజ్రేష్ యాదవ్



**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 02**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్‌కు మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మరియు మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించేందుకు ఇప్పటి నుంచే బూత్ స్థాయి వరకు పార్టీ శక్తిని పెంపొందించే దిశగా నాయకులు, కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పార్టీ కార్యకర్తలను సమాయత్తం చేయాలని పేర్కొన్నారు. తదుపరి వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా నిలబెట్టేందుకు కట్టుబడి పనిచేస్తానని ఆశ్వాసం ఇచ్చారు. అధినేత్రి సోనియా గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే, పార్లమెంటరీ నాయకుడు రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియదు మంత్రి కోమటిరెడ్డి




**హైదరాబాద్, నివాస్ న్యూస్ డిసెంబర్ 2**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియదని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసి తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు.

పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు.

పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని ఆరోపించారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు.

ఇంతకీ ఏం జరిగిందంటే..

కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని రాజకీయ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు..

## నేడు వైకుంఠ ద్వార దర్శనాలకు ఈ-డిప్




**తిరుమల నివాస్ న్యూస్ డిసెంబర్ 2**

శ్రీవారి ఆలయంలో ఈనెల 30 నుంచి ప్రారంభంకానున్న వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి మొదటి మూడు రోజులకు ఆన్‌లైన్ ఈ-డిప్‌లో ఎంపికైన భక్తుల వివరాలను మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు తితిదే విడుదల చేయనుంది.




## సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి...


### పిఆర్సిని వెంటనే అమలు చేయాలి:టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ ఎన్ కృష్ణ డిమాండ్



**నివాస్ న్యూస్ అశ్వాపురం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ 12వ మహాసభ మండల అధ్యక్షులు కారం సీతారామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో విశిష్ట అతిథిగా యోగితా వేణి పీజీహెచ్ఎం, టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా ఎన్ కృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి నివేదికను తెప్పించి వెంటనే అమలు చేయాలని, సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి బి రాము పాల్గొని మాట్లాడుతూ ఇప్పుడు అకస్మాత్తుగా ఐదు సంవత్సరాలు సర్వీస్ కలిగిన ఉపాధ్యాయులందరూ తాము సర్వీసులో కొనసాగాలంటే మరియు ప్రమోషన్ పొందాలంటే ఉపాధ్యాయులు తప్పక ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ పాస్ అవ్వాలని నిబంధన విధించడం సరికాదని తెలిపారు. మండల మహాసభలో సంవత్సర కాలంగా జరిగిన కార్యకలాపాల నివేదికను ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ చంద్రు ప్రవేశపెట్టగా ప్రతినిధులు చర్చించి ఆమోదించారు. అనంతరం మండల శాఖకు సంబంధించిన నూతన కమిటీ ఎన్నిక జరిగింది.ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ కృష్ణ జిల్లా కార్యదర్శి బి రాము వ్యవహరించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా కారం సీతారామయ్య, ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ చంద్రు, ఉపాధ్యక్షులుగా బానోత్ మంగీలాల్ నాయక్,మహిళా ఉపాధ్యక్షురాలుగా జి సునీత, కోశాధికారిగా సలిందర్ సింగ్ (సోనీ),కార్యదర్శులుగా నాగేశ్వరరావు, సురేష్ , ముసిరా,సుధీర్,మహిళా సబ్ కమిటీ కన్వీనర్ గా ఎం.వి లక్ష్మి ప్రసన్న ,ఆడిటర్ గా రామకృష్ణయ్య,ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ 17 సంవత్సరాల బాలబాలికల సెలక్షన్ స్థానిక సింగరేణి అంబేద్కర్ స్టేడియం భూపాలపల్లి నిర్వహించడం







**భూపాలపల్లి జిల్లా డిసెంబర్ 2 న్యూస్**

జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులు వచ్చిన డీఈవో ఎం రాజేందర్ గారు ప్రారంభించడం జరిగింది ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి దాదాపు 450 మంది బాలలు బాలికలు పాల్గొన్నారు క్రీడల్లో మంచి నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులను ఎంపిక చేసి అతి త్వరలో జరిగే మహబూబ్నగర్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పంపించడం జరుగుతుంది అని ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ లావుడ్య జైపాల్ తెలపడం జరిగింది యొక్క కార్యక్రమంలో పిడి పీటీలు రమేష్ రాజయ్య సురేష్ సాంబమూర్తి సరస్వతి అన్వర్ మమత శ్రీ కోటి సాంబరాజు రియాజ్ వెంకటేష్ కోచ్ శీను మొదలగును పాల్గొనడం జరిగింది

## కేరళ వాదనల్లో న్యాయం ఉంది

న్యూఢిల్లీ : కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఈ నెల 13 తర్వాత కనీసం ఒక వారం రోజుల పాటు పొడిగించాలని కేరళ ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు చేస్తున్న అభ్యర్థనలు సరైనవేనని, వాటిల్లో న్యాయం వుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. భారత ఎన్నికల కమిషన్ వాటిని లోతుగా పరిశీలించాల్సిన అవసరం వుందని అభిప్రాయపడింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఇసికి అభ్యర్థన పంపని పక్షంలో పొడిగింపునకు గల కారణాలను వివరిస్తూ ఒక లేఖను పంపాల్సిందిగా కేరళ ప్రభుత్వాన్ని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని బెంచ్ మంగళవారం ఆదేశించింది. బుధవారానికల్లా ఇసికి ఈ అభ్యర్థన అందేలా చూడాలని పేర్కొంది. రాష్ట్రం చేసిన అభ్యర్థనలను సానుభూతితో, నిష్పాక్షికతతో రాబోయే రెండు రోజుల్లో పరిశీలించాల్సిందిగా ఇసిని కోర్టు కోరింది. కింది స్థాయి ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైన స్థానిక సంస్థల ఎన్నికలను ఎలాంటి అడ్డంకులు లేకుండా నిర్వహించుకునేందుకు అనుమతించాల్సిందిగా రాష్ట్రప్రభుత్వం, రాజకీయ పార్టీలు చేసిన అభ్యర్థనలను కూడా బెంచ్ పరిగణనలోకి తీసుకుంది.

# నర్సింగ్ రావు కనుభడుట లేదు తమ్ముడైన దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేయడం జరుగుతుంది....



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 02**

మీడియా మిత్రులకు తెలియజేయునది ఏమనగా శ్రీరామ్ నగర్ కాలనీ ,బాలాజీ నగర్ కు చెందిన యాట నర్సింగ్ రావు పద్మారావు,వయసు 40 సంవత్సరాలు గత కొద్దికాలంగా మతిస్థిమితం సరిగా లేకపోవడంతో ఎలాంటి పనిచేయకుండా తన తమ్ముడైన యాట దుర్గాప్రసాద్ ఇంట్లో ఉంటున్నాడు. అయితే తేదీ 01. 12 .2025 నాడు ఉదయం 9 గంటల సమయంలో దుర్గాప్రసాద్ పనికి వెళ్లగా నర్సింగ్ రావు ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. తర్వాత సాయంత్రం 6 గంటల సమయంలో దుర్గాప్రసాద్ పని ముగించుకొని ఇంటికి రాగా తన అన్న నర్సింగ్ రావు కనిపించలేదు .దీంతో తన అన్న గురించి బంధువుల ఇండ్లలో మరియు చుట్టుపక్కల అంతా వెతకడం జరిగింది. ఎక్కడ కనపడక పోయేసరికి తన అన్న గురించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది .కావున నర్సింగ్ రావు తమ్ముడైన దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేయడం జరుగుతుంది....

# సీఎం సభలో ఆకట్టుకున్న చిన్నారి నైనిక రజువా..

**పర్యావరణ పరిరక్షణకు పిలుపు**

**ప్రజాప్రతినిధుల నుంచి ప్రశంసలు**



**నివాస్ న్యూస్ పాల్వంచ ( భద్రాద్రి ప్రతినిధి హేమశ్రీ )**

ఆక్సిజన్ కోసం మొక్కలు నాటి, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిదని పేర్కొంటూ చిన్నారి నైనిక రజువా మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన సీఎం సభలో గట్టిగా చాటింది. పాల్వంచలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన సందర్భంగా సింగరేణియన్, ప్రకృతి హరితదీక్ష వ్యవస్థాపకులు, మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీచే ప్రశంసలందుకున్న కె.ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రకృతి హరితదీక్ష చేపట్టిన కొత్తగూడెం సెయింట్ మేరీస్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న నైనిక రజువా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. "ఈరోజు మొక్కలు నాటకపోతేం రేపు మొక్కలను వీపున మోయాల్సిన పరిస్థితి వస్తుంది" అంటూ ప్రజలకు అవగాహన కల్పించింది. ఒక చేతిలో ప్లకార్డు, భుజాలపై మొక్కతో నిలుచుని.. ప్రతి ఒక్కరూ "అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని", పుట్టిన రోజులు, పెళ్లిళ్ల వంటి శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సందేశం ఇచ్చింది. నైనిక ప్రదర్శన సీఎం సహా సభకు హాజరైన అందరినీ ఆకట్టుకుంది. పలువురు విద్యార్థులు, ప్రజలు ఆమెతో ఫోటోలు దిగుతూ అభినందనలు తెలిపారు. చిన్న వయసులోనే పెద్ద సందేశం ఇచ్చిన నైనికకు సభలో ప్రత్యేక ప్రశంసలు దక్కాయి. ఈ సభలో సీఎం రేవంత్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు బలరాం నాయక్,రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మట్టా రాగమయి దయానంద్, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుల చేసిన "సేఫ్టి అండ్ సెక్యూరిటి ఆఫ్ ద చిల్డ్రన్ ఇన్ ద స్కూల్" అనే కార్యక్రమానికి కమీషన్ సభ్యులు చందన, సరిత, డిఈఓ విజయ కుమారిలతో కలిసి హాజరైనారు.








నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 02 మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. విద్యనందించడం వ్యాపారం కాదు బాధ్యతగా స్వీకరించడంతోపాటు బాలల ను అన్ని కోణాలలో కాపాడాల్సిన బాధ్యత కూడా పాఠశాల యాజమాన్యాలదే అని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ఛైర్మన్ సీత దయాకర్ అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుల చేసిన " సేఫ్టి అండ్ సెక్యూరిటి ఆఫ్ ద చిల్డ్రన్ ఇన్ ద స్కూల్" అనే కార్యక్రమానికి కమీషన్ సభ్యులు చందన, సరిత, డిఈఓ విజయ కుమారిలతో కలిసి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల జరిగిన చిన్నారిపై ఆయమ్మ చేయి చేసుకున్నటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు గాను ప్రైవేట్ స్కూల్స్ లో ఉపాధ్యాయులకు అవగాహాన, కౌన్సిలింగ్స్, సేఫ్టీ మెజర్స్, పిల్లలకి కౌన్సలర్స్, సిసి కెమెరాలు, వెహికిల్స్ మెజర్స్, పొక్సొ చట్టం పై అవగాహన వంటి అంశాల పై ఫైలెట్ ప్రాజెక్టుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాను ఎంపిక చేసుకొని బాలలరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారా లేదా అని పర్యవేక్షిస్తామని ఛైర్మన్ సీత దయాకర్ అన్నారు. పిల్లల భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాలలో వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. మన ఇంట్లో పిల్లల పట్ల ఎంత బాధ్యతగా ఉంటామో అంతే బాధ్యత వారిపట్ల ఉండాలన్నారు. సంఘటనలు జరిగిన తరువాత తీసుకునే చర్యలకంటే, ముందుగా తీసుకునే నివారణ చర్యలు ముఖ్యమన్నారు. ఇటువంటి సంఘటనలు తలెత్తకుండా పాఠశాల యాజమాన్యాలు బాద్యతగా వ్యవహరించాలన్నారు. పిల్లలకు శారీరక శ్రమ అవసరమని అందుకు గ్రౌండ్స్ లో అడుకోవాలని తద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. పిల్లలకు సంబంధించిన చట్టాల పట్ల పాఠశాలలోని సిబ్బంది అందరికి అవగాహన కల్పించడమే కాకుండా చట్టాలు అమలు పరచాలని సూచించారు. ప్రతి పాఠశాలలో కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రతి నెల సమావేశమై సమస్యలను చర్చించి సమస్యలను అధిగమించేలా చూడాలన్నారు. పిల్లల పరిరక్షణ చాలా ముఖ్యమని చిన్న చిన్న నిర్లక్షాలతో పెద్ద సమస్యలు ఉత్పన్నమవుతాయని, ఎలాంటి నిర్లక్ష్యాలకు తావు లేకుండా పూర్తి బాధ్యత స్కూల్ యాజమాన్యాలు తీసుకోవాలన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని కాపాడాలన్నారు. పిల్లలకు తల్లిదండ్రులతో పాటు టీచర్లే ముఖ్యమని, వారి భవిష్యత్తుకు టీచర్లే బాధ్యులన్నారు. తెలంగాణాకు ఉత్తమ పౌరులను అందించే బాధ్యత టీచర్లదేనని, అందరి విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని ఒకరు, ఇద్దరి పట్ల నిర్లక్ష్యం వహించిన అది సరికాదన్నారు. పాఠశాలయాజమాన్యాలు తెలిపిన సమస్యలను తాము పరిశీలిస్తామని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా ఇంటర్మిడియెట్ అధికారి కిషన్, ప్రైవేట్ పాఠశాలలయాజమాన్యాలు , తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు పవన్ కళ్యాణ్ వెంటనే క్షమాపణ చెప్పాలి - ఉద్యమకారుడు బందెల పరమేష్

**"పరిణితి చెందిన నాయకుడిలా కాకుండా వ్యవహరిస్తున్నారు తెలంగాణ ప్రజల భావాలను దెబ్బతీశారు"**



నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం డిసెంబర్ 02 ప్రతినిధి: కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోవడాన్ని "తెలంగాణ వారి దిష్టి" కారణమని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు చాలా హాస్యాస్పదంగా, బాధ్యతారహితంగా ఉన్నాయని తెలంగాణ ఉద్యమకారుడు బందెల పరమేష్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రాల మధ్య సౌహార్దానికి భంగం కలిగించే విధంగా పవన్ కళ్యాణ్ మాట్లాడటం నాయకుడి వేషధారణలో అసలైన పరిణితి లోపాన్ని చూపుతున్నదని అన్నారు. మాట్లాడే ప్రతి పదం ప్రజల మనోభావాలను దెబ్బతీసే అవకాశం ఉన్నప్పుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అసలు సరికాదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలను అవమానించేలా చేసిన ఈ వ్యాఖ్యలకు పవన్ కళ్యాణ్ తక్షణం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆయన ఏ సినిమాలో అయినా తెలంగాణలో విడుదల నిరోధించేందుకు ఉద్యమకారులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. రాజకీయ నాయకుడిగా సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందించే విధంగా మాట్లాడాల్సిన అవసరం ఉందని, ప్రజలను విభజించేలా, అపార్థం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం అనర్థమని బందెల పరమేష్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల స్వాభిమానం ఎక్కడా తగ్గదని, ఎవరి అనుచిత వ్యాఖ్యలనైనా బలంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

# అస్వస్థతకు గురైన మాజీ కౌన్సిలర్

**పరామర్శించిన టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**



**నివాస్ న్యూస్ కొత్తగూడెం (హేమశ్రీ భద్రాద్రి ప్రతినిధి)**

కొత్తగూడెం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రుక్మంగధర్ బండారి అస్వస్థతకు గురై సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ,కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆసుపత్రికి చేరుకుని వారిని పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వీరి వెంట బీఆర్ఎస్ పార్టీ వేముల ప్రసాద్ బాబు, పరమేష్ యాదవ్,బి శ్రీను,హైమద్ టీబీజీకేఎస్ నాయకులు సూరజ్, తిరుపతి, అశోక్,అనుదీప్ ఉన్నారు.

# జోహార్ నగర్ డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించండి - గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు అమలు చేయాలని ఈటెల రాజేందర్ డిమాండ్

**తీర్పు ఉన్నా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం ప్రజలపై అన్యాయం**






నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ డిసెంబర్ 02 జోహార్ నగర్ డంపింగ్ యార్డ్ విషయమై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ స్పష్టంగా తీర్పు ఇచ్చి, డంపింగ్ యార్డు తొలగించి వేరే ప్రాంతానికి మార్చాలని ఆదేశించినా, ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయకపోవడం తీవ్రంగా ఖండనీయమని బీజేపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం ప్రమాదంలో పడుతున్నా ప్రభుత్వము చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. పార్లమెంటు సమావేశాలు ముగిసిన వెంటనే డంపింగ్ యార్డ్ తరలింపు కోసం పోరాటాన్ని మరింత తీవ్రం చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజల సమస్యలపై రాజీ పడే ప్రసక్తే లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శీను, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, విక్రమ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, నక్క కిషోర్ గౌడ్, రవీందర్ రెడ్డి, అక్కల సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో మంత్రి లోకేష్ భేటీ

## ఏపీలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధిపై చర్చ



ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2 న్యూఢిల్లీ: విమానాశ్రయాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో అంతర్జాతీయంగా పేరెన్నికగన్న జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఇందుకు సంబంధించి ఏవియేషన్ ఎడ్యుసిటీ మొత్తం అభివృద్ధి ప్రణాళికను ఈ సందర్భంగా ఖరారు చేశారు. ఈ ఎడ్యుసిటీని జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. విశాఖ ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ద్వారా విమానయాన, అంతరిక్ష, రక్షణ రంగాల విద్య, శిక్షణలకు హబ్ గా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకురానున్నారు. ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు ఉత్తరాంధ్ర ప్రాంతానికి గేమ్ ఛేంజర్ గా మారడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని వేగవంతం చేయనుంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో పాటు జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులు ఎస్జికే కిషోర్, సి.ప్రసన్న, పీయుష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదు.

-9000 వేల కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి.
-వసతి గృహాల విద్యార్థులకు డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలి.
-డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి అవసరమైన నూతన తరగతి గదులు, వసతి గృహాలు నిర్మించాలి.
-పిడిఎస్ యూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన నేపథ్యంలో రాష్ట్ర విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 9000 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి. రీయంబర్స్మెంట్ చెల్లించమని కళాశాలల యాజమాన్యాలు నిరసనలకు దిగితే కళాశాలలకు విజిలెన్స్ అధికారులను పంపి తనిఖీలతో భయపెట్టాలని చూశారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కొరత వెంటాడుతోంది. అవసరమైన బడ్జెట్ లేక, రెగ్యులర్ అధ్యాపకులు లేక, నాసిరకం సౌకర్యాలతో యూనివర్సిటీ హాస్టల్ వసతి గృహాలు వెలవెలబోతున్నాయి. రాష్ట్రంలో రెగ్యులర్ ఎంఈఓ, డిప్యూటీ డిఈఓ, డీఈవో పోస్టులను భర్తీ చేయడం లేదు, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయట్లేదు, కేజీబీవీ విద్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది శ్రమదోపిడికి గురవుతోంది,గురుకులాల మాదిరిగా కేజీబీవీ విద్యాలయాల్లో తగు సదుపాయాలు కల్పించాలి. ప్రభుత్వ గురుకులాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల మరమ్మత్తులకు నిధులు కేటాయించిన ప్రభుత్వం ఆయా నిధుల వినియోగంపై సరైన పర్యవేక్షణ లేదు. కొన్నిచోట్ల కాంట్రాక్టర్లు తప్పుడు బిల్లులను సృష్టించి నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. వసతి గృహాల్లో నివాస ఉంటూ చదువుకునే విద్యార్థులకు సకాలంలో డైట్ చార్జీలు విడుదల చేయడం లేదు, వసతి గృహాల నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించడం లేదు. వసతి గృహాల్లోని విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పెండింగ్ నిధులు తక్షణమే విడుదల చేయాలి, ప్రభుత్వ పాఠశాలల కాంటింజెన్సీ నిధులు విడుదల చేయాలి. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలి, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలి. జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నాం జిల్లాలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నాం. ప్రస్తుతం యూనివర్సిటీలో 5 ఇంజనీరింగ్ కోర్సులు, రెండు యూజీ కోర్సులు, రెండు పీజీ కోర్సులు ఉన్నాయి. సుమారు 800 మంది విద్యార్థులు సంబంధిత యూనివర్సిటీలో విద్యనభ్యసిస్తున్నారు. ఇంజనీరింగ్ కోర్సులకు ఏఐసిటిఈ నిబంధనలకు తగ్గట్టుగా తగు సంఖ్యలో ప్రొఫెసర్లు లేరు, యూజీసీ నిబంధనలు తగ్గట్టుగా, డిగ్రీ, పిజి కోర్సులకు అవసరమైన అధ్యాపకులు లేరు. యూనివర్సిటీలో అధ్యాపకుల కొరత ఉండగా 5 ప్రొఫెసర్లను డిప్యూటేషన్ పై ఇతర జిల్లాలకు పంపారు. తక్షణమే ఆయా ప్రొఫెసర్లను వెనక్కు తీసుకురావాలి. ప్రస్తుతానికి 12 మంది రెగ్యులర్ ప్రొఫెసర్లు, 7 కాంట్రాక్టు అధ్యాపకులు,మరి కొంతమంది నాన్ టీచింగ్ సిబ్బంది యూనివర్సిటీలో పనిచేస్తున్నారు. యూనివర్సిటీలో తక్షణమే ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి, తక్షణమే యూనివర్సిటీ కు అవసరమైన నూతన తరగతి భవనాలు,వసతి గృహాలు నిర్మించాలి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలి. యూనివర్సిటీ భూములను కాపాడాలి.గత ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం చేసింది, కలెక్టరేట్,మెడికల్ కళాశాల,ఎస్పీ ఆఫీసులకు యూనివర్సిటీ భూములను కేటాయించారు. వెంటనే యూనివర్సిటీకి అవసరమైన భూమిని సేకరించాలి. సంబంధిత యూనివర్సిటీలో మల్టిపుల్ యూజీ,పీజీ కోర్సులు నిర్వహించాలి, పారిశ్రామిక ప్రాంతం అయినందున జిల్లా అవసరాలకు తగ్గట్టుగా నూతన కోర్సులను తీసుకురావాలి. యూనివర్సిటీలో పరిశోధనలు ప్రారంభించాలి. పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి,జిల్లా కార్యదర్శి మునిగెల శివప్రసాద్ అక్రమ అరెస్టులను ఖండించండి. జిల్లాలో రేవంత్ రెడ్డి పర్యట నేపథ్యంలో జిల్లా పిడిఎస్ యూ నాయకత్వాన్ని ముందస్తు అరెస్టులు చేశారు, కాచనపల్లి పోలీస్ స్టేషన్లో కాంపాటి పృధ్వీని, భద్రాచలం పోలీస్ స్టేషన్లో మునిగల శివ ప్రశాంత్ ను అరెస్టు చేసి నిర్బంధించారు. ప్రజాపాలన అని చెప్పుకుంటూనే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అక్రమ అరెస్టులను ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఖండిస్తున్నది.

# మానసిక ఒత్తిడిని జయించడానికి మెడిటేషన్ అవసరం.

నిత్య జీవితంలో యోగ అవసరం
వ్యక్తిత్వ వికాస నిపుణురాలు,కైరో థెరపీ డాక్టర్ మరియు జిల్లా యోగా ట్రైనర్ కొచ్చర్ల కమలారాణి




**నివాస్ న్యూస్ పాల్వంచ**

పాల్వంచ మండలం కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ నందు వ్యాయామ ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ తరగతులకు వ్యక్తిత్వ వికాస నిపుణురాలు, కైరో థెరపీ డాక్టర్ మరియు జిల్లా యోగా ట్రైనర్ కొచ్చర్ల కమలారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమల రాణి శిక్షణ తరగతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ. విద్యార్థులకు వారి మానసిక శారీరక మరియు క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయుడు మానసిక ఏకాగ్రత ఇలా ఉండాలో మెడిటేషన్ చేసి సాధన చేయించారు. విద్యార్థుల క్రీడా నైపుణ్యాలు,ఆరోగ్యం విద్యా పలు అంశాలపై శిక్షణా ఇచ్చారు. అనంతరం కమలా రాణి ను వ్యాయామ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్ ఎం. చందు,గిరిజన సంక్షేమ శాఖ క్రీడల అధికారి గోపాల రావు, ఎఎస్ ఓ లు వెంకట నారాయణ, నాగేశ్వర రావు,రాంబాబు, బాలసుబ్రమణ్యం,బుగ్గ వెంకటేశ్వర్లు,నరసయ్య వెంకటేశ్వర్లు,సైదులు నగేష్ ప్రసాద్ వి వెంకన్న బి హరికృష్ణ వీరాంజి హర్షా, వెంకటేశ్వర్లు వసంతం మోతిలాల్ వివిధ పాఠశాలల పిడి,పిఈటి లు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కరపత్రాల విడుదల

మారుతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ కాంతారావు
పూలే అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షులు







**భద్రాచలం టౌన్//నివాస్ న్యూస్ ప్రతినిధి**

భారతదేశ ముద్దుబిడ్డ నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి కరపత్రాన్ని విడుదల చేసిన భద్రాచలం ప్రముఖ విద్యాసంస్థల అధినేత , డాక్టర్ కాంతారావు చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామల సత్యం ,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్రాజ్, తెలంగాణ సోషలిస్టు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బుయ్యన వీరబాబు, పాల్గొని తన సేవలను గుర్తించి డాక్టర్ కి శాలువాతో సన్మానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలే అంబేద్కర్ ఆశయాల సాధన కోసం నిరంతరం పూలే అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళుతూ బహుజన ల కు రాజ్యాధికారం అంతిమ లక్ష్యమని వారు తెలియజేసినారు,

# జర్నలిస్టు ఇమంది ఉదయ్ కుమార్ అక్రమ అరెస్టు...

## అరెస్టును ఖండించిన జర్నలిస్టులు...




**నివాస్ న్యూస్ కొత్తగూడెం (హేమ శ్రీ భద్రాద్రి ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గంలో మంగళవారం సీఎం పర్యటన సందర్భంగా మంగళవారం ఉదయం టీయూడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ ను కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.. దీంతో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అక్రమ అరెస్టులపై నిరసన తెలిపేందుకు జర్నలిస్టులు పోలీస్ స్టేషన్కు తరలివచ్చారు. టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు, ఇందిరమ్మ ఇండ్లు హెల్త్ కార్డులు కోసం గతంలో సీఎం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి వచ్చిన సందర్భంలో నిరసన తెలిపారు. ఈనేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కొత్తగూడెం మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న క్రమంలో ఉదయ్ కుమార్ ను ముందస్తు అరెస్టు చేశారు.. ఈ అక్రమ అరెస్టులకు నిరసనగా జర్నలిస్టులు, జర్నలిస్ట్ సంఘాలు మద్దతు తెలిపాయి. దీంతో దిగివచ్చిన పోలీసులు మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో టీయూడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం టి యు డబ్ల్యూ జే ఐ జేయు నిరంతరం పోరాటం చేస్తుందని ఎట్టి పరిస్థితుల్లో వెనక్కు తగ్గదని అరెస్టులతో ఉద్యమాన్ని అణచలేరని హెచ్చరించారు. కార్యక్రమంలో ఈశ్వర్, ఏర్పుల సుధాకర్, లక్ష్మణ్, సైదులు, కోలా కుమార్, సత్యనారాయణ, కొండా జంపన్న, కిరణ్ కుమార్, చదలవాడ సూరి మురళి కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ ముస్తఫా నగర్ శాఖలో ఘనంగా సోషల్ వీక్ లో భాగంగా గ్రాండ్ పేరెంట్స్ డే



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

శ్రీ చైతన్య స్కూల్ ముస్తఫా నగర్ శాఖలో ఘనంగా సోషల్ వీక్ లో భాగంగా గ్రాండ్ పేరెంట్స్ డే ను విద్యార్థులు ,అధ్యాపకులు,సిబ్బంది ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో చిన్నారుల తాతలు, నానమ్మలు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న కాలం గురించి అప్పుడు ఉన్న కాలం గురించి తేడాను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారి అనుభవాలను పంచుకోవడం జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీదేవి గారు మాట్లాడుతూ ఇంట్లో పెద్దవారు ఉండడం వలన చిన్నారుల్లో మంచి అలవాట్లు వెలువడతాయి అని , "పెద్దల మాట చద్దనం మూట"అంటే మన పెద్దవాళ్ళ (తాతలు) ఏ పని చెప్పిన మనం మాట తీయకుండా పాటించడం మన కర్తవ్యం అని విద్యార్థులకు అర్థం అయ్యేలా చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ పార్వతీ గారు మాట్లాడుతూ ముందుగా సోషల్ వీక్ గురించి దాని యొక్క ఉపయోగాలు గురించి మాట్లాడుతూ ఇంట్లో పెద్దవాళ్ళు ఉండడం వలన వారి వల్ల మనకు ఎన్ని రకాల ఉపయోగాలు ఉన్నాయో తెలపడం జరిగింది. ఈ కార్య క్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ప్రైమరీ కో ఆర్డినేటర్ పార్వతీ గారు, ప్రైమరీ ఇంచార్జి వినీత, ప్రీ ప్రైమరీ ఇంచార్జీ తన్వీర్,హై స్కూల్ డీన్ ప్రవీణ్ ఉపాధ్యాయ బృందం మరియు గ్రాండ్ పేరెంట్స్ పాల్గున్నారు.

# రైలు కింద ప్రేమ జంట రొమాన్స్ తృటిలో తప్పిన ప్రమాదం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2**



ఇటీవల కొందరు ప్రేమికులు హద్దులు దాటి ప్రవర్తిస్తున్నారు. తాము జనాల మధ్య ఉన్నామనే విషయం మర్చిపోయి.. మరీ ప్రవర్తిస్తున్నారు. మరికొన్ని ప్రేమ జంటలు అయితే బైకులపై రొమాన్స్ చేస్తూ రెచ్చిపోతుంటాయి. ఇలా శృతిమించి రెచ్చిపోయిన కొందరు ప్రాణాలు సైతం కోల్పోయారు. ఇంకొందరు గాయపడి.. జీవితాన్ని నరకంగా సాగిస్తున్నారు. తాజాగా ఓ ప్రేమ జంట కూడా ఎక్కడా స్థలం లేనట్లు.. రైల్వే ట్రాక్పై ఆగిన గూడ్స్ ట్రైన్ కింద రొమాన్స్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే వీడియో చివర్లోని సన్నివేశం అందరినీ షాక్ కు గురి చేస్తోంది. ఆ ప్రేమ పక్షులు పెను ప్రమాదం నుంచి బయటపడ్డారు.

ఇద్దరూ ప్రేమికులు రైల్వే ట్రాక్ పై ఆగి ఉన్న గూడ్స్ ట్రైన్ కింద కూర్చొన్నారు. చేతులు పట్టుకుని రొమాన్స్ చేసుకోవడం ఆ వీడియో లో కనిపిస్తుంది. పసుపు రంగు చీర ధరించిన మహిళను ఆమె ప్రియుడు కౌగిలించుకోవటం కనిపిస్తుంది. వారు తమ చుట్టూ ఏం జరుగుతుందో అనే విషయాన్ని కూడా మరచి రొమాన్స్ లో మునిగిపోయారు. తమను ఎవరూ చూడటం లేదని భావించి.. వేరే లోకంలో మునిగిపోయారు. ఇక గూడ్స్ రైలు ఆవాసంగా మారడంతో మొదట్లో యువకుడు తన ప్రియురాలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ కనిపిస్తారు. కాసేపటి తర్వాత గూడ్స్ రైలు అకస్మాత్తుగా నెమ్మదిగా కదలడం ప్రారంభిస్తుంది. ట్రైన్ నుంచి పెద్ద శబ్దం రావడంతో గాఢంగా ప్రేమలో ఉన్న ఈ జంట భయపడింది.

అకస్మాత్తుగా గూడ్స్ రైలు స్టార్ట్ అయిందని గ్రహించి.. వెంటనే తేరుకున్నారు. ఒకరినొకరు పట్టుకుని ట్రాక్ నుంచి పక్కకు తప్పుకున్నారు. వారు పక్కకు రాగానే గూడ్స్ ట్రైన్ స్పీడ్ గా అక్కడి నుంచి వెళ్లిపోయింది. తృటిలో ప్రమాదం నుంచి బయటపడటంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. కొన్ని సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియో వైరల్ గా మారింది. ఈ వీడియోపై నెటిజన్లు ఓ రేంజ్ లో కామెంట్స్ చేస్తున్నారు. క్షణిక సుఖం కోసం ప్రాణాలు తీసుకుంటారా? అంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్ సెకండ్ ఇయర్ విద్యార్థి ఆత్మహత్య

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2 యూనివర్సిటీలోని ఆక్సిజన్ పార్కులో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న మైనింగ్ డిపార్ట్మెంట్ బీటెక్ సెకండ్ ఇయర్ విద్యార్థి విద్యార్థి హుజూరాబాద్ ప్రాంతానికి చెందినట్లుగా గుర్తించిన పోలీసులు.



# తెలంగాణ విజన్ డాక్యుమెంట్ 2047లో మహిళా సాధికారత, ఆర్థిక అభివృద్ధికి పెద్ద పీట

**95 శాతం మంది మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా విజన్ డాక్యుమెంట్ -2047**
**మహిళల ఉపాధి, ఉద్యోగ అవకాశాలను విస్తృతంగా పెంచేందుకు సమగ్రమైన వ్యూహం**
**డాక్యుమెంట్ రూపకల్పనలో అధికారులకు పలు కీలక సూచనలు చేసిన మంత్రి సీతక్క**

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2

తెలంగాణ విజన్ డాక్యుమెంట్ - 2047 రూపకల్పనలో భాగంగా మహిళల సాధికారత, ఆర్థిక అభివృద్ధి, సంరక్షణ పోషకాహారం అంశాలపై చేపట్టాల్సిన కీలక చర్యలపై మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మంగళవారం ఉదయం ప్రజాభవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజ, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ పాల్గొన్నారు. సమావేశంలో మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణకు సంబంధించి విభిన్న అంశాలపై మంత్రి సీతక్క పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. తెలంగాణ మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు 52.7 శాతంగా ఉందని..దాన్ని 2047 నాటికి 95 శాతానికి చేరేలా విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేయాలని సూచించారు. మహిళల ఉపాధి%–%ఉద్యోగ అవకాశాలను విస్తృతంగా పెంచేందుకు సమగ్రమైన వ్యూహం ఉండాలని ఆమె స్పష్టం చేశారు. మహిళల సంరక్షణ, పోషకాహారం ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని మంత్రి పేర్కొన్నారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేసే లక్ష్యంతో విభిన్న వ్యాపారాల్లో మహిళలను ప్రోత్సహించేలా విజన్ 2047 డాక్యుమెంట్ ఉండేలా చూడాలన్నారు.



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మహిళా సంఘాల ద్వారా యూనిఫాంలు కుట్టించడాన్ని ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఏడాది మహిళా సంఘాలకు రూ. 30 కోట్లు పైగా ఆదాయం లభిస్తోందని చెప్పారు. ప్రైవేట్ రంగంలో కూడా మహిళా సంఘాల నైపుణ్యాన్ని వినియోగిస్తూ, ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్లు, హాస్టళ్లలో విద్యార్థుల యూనిఫామ్ తయారీ పనులు మహిళా సంఘాలకే అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే 2047 విజన్ ప్రకారం అన్ని మహిళలకు యూనివర్సల్ చైల్డ్ కేర్, యూనివర్సల్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఆమె పేర్కొన్నారు. అయితే విజన్ 2047లో మహిళా సాధికారతకు సంబంధించిన కీలక అంశాలు... ప్రజా ప్రభుత్వం అమలు చేయనున్న ప్రధాన చర్యలు కింది విధంగా ఉన్నాయి.

విజన్ 2047 - మహిళతోనే తెలంగాణ ప్రగతి

తెలంగాణ ప్రభుత్వం 2047 నాటికి రాష్ట్ర అభివృద్ధిలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసం 'కోటి మంది మహిళలను కోటీశ్వర్లు' చేసే కార్యక్రమాన్ని కీలకంగా తీసుకుని, ప్రతి మహిళకు ఆర్థిక భద్రత, డిజిటల్ జ్ఞానం, వ్యాపార అవకాశాలు, గ్లోబల్ మార్కెట్ చేరుకోవడానికి సహాయం చేసే చర్యలు ప్రారంభించింది.

ప్రభుత్వం తీసుకుంటున్న ముఖ్యమైన చర్యలు

విద్య, భద్రత

బాలికలు విద్య పూర్తి చేసేలా స్కాలర్‌షిప్‌లు, రవాణా సౌకర్యాలు కల్పిస్తోంది.

ఫైనాన్షియల్ - డిజిటల్ జ్ఞానం, చిన్న వ్యాపార నైపుణ్యాలు నేర్పుతోంది.

బాల్య వివాహాలు ఆపేందుకు, లింగ సమానత్వంపై అవగాహన పెంచుతోంది.

ఉద్యోగం, వ్యాపారం కోసం సహాయం

మహిళలు పని చేసే చోట పిల్లల కోసం నాణ్యమైన క్రెచ్‌లు ఏర్పాటు.

మహిళల వ్యాపారాలకు అవసరమైన అనుమతులు, సేవలు ఒక్కే వేదికలో అందుబాటులోకి.

ఎస్ హెచ్ జి లావాదేవీలను డిజిటైజ్ చేసి బ్యాంకు రుణాలు సులభంగా అందేలా చేస్తోంది.

గ్లోబల్ మార్కెట్ అవకాశాలు

WE-Hub, T-Hub సహకారంతో మహిళా స్టార్టప్స్ ను విదేశీ మార్కెట్‌లకు తీసుకెళ్లే లా ప్రణాళికలు

పరిశ్రమలు, ఉపాధి

మహిళల కోసం ప్రత్యేక పరిశ్రమ క్లస్టర్లు.

డిజైన్ ల్యాబ్‌లు, జి.ఐ ఉత్పత్తులకు గ్లోబల్ సర్టిఫికేషన్.

టెక్స్టైల్, పర్యాటకం, సోలార్, ఆగ్రో%–%ఫుడ్ రంగాల్లో మహిళల కోసం ప్రత్యేక ప్రోత్సాహం.

సురక్షిత రవాణా, మంచి పాలన

మహిళల కోసం సురక్షిత రూట్లు, ప్రత్యేక రవాణా సేవలు.

రహదారులపై లైటింగ్, పర్యవేక్షణతో సేఫ్టీ గ్రిడ్ వ్యవస్థ.

మహిళా మిషన్ ద్వారా మహిళల అభివృద్ధిని పర్యవేక్షించే కొత్త వ్యవస్థ.

ఇన్నోవేషన్, ఉపాధి, మద్దతు

మహిళల కోసం ప్రత్యేక ఫెలోషిప్‌లు, స్టార్టప్ ప్రోత్సాహం.

ఉద్యోగాలకు తిరిగి చేరే మహిళలకు శిక్షణ, పన్ను రాయితీలు.

వర్కింగ్ విమెన్ హాస్టల్స్, ఫ్లెక్సిబుల్ వర్క్ సౌకర్యాలు.

వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధ మహిళలకు జీవనోపాధి అవకాశాలు

దివ్యాంగుల కోసం ప్రత్యేక చర్యలు

చిన్నప్పుడే గుర్తింపు, కుటుంబాలకు మార్గదర్శనం.

టెలి కౌన్సిలింగ్, సపోర్ట్ గ్రూపులు.

జిల్లా రీహాబిలిటేషన్ కేంద్రాలు.

దివ్యాంగుల ఎస్ హెచ్ జి.లు, రుణ సదుపాయాలు.

పాఠశాలల్లో అడ్మిషన్ నిరాకరణకు నో–డినైల్ పాలసీ.

అసిస్టివ్ టెక్నాలజీ, యాక్సెసిబుల్ మౌలిక వసతులకు ప్రోత్సాహం.

ఇలా పలు రంగాల్లో మహిళలకు ప్రోత్సాహం అందిస్తూ, మహిళా అభివృద్ధిని కేంద్రంగా చేసుకుని ప్రణాళికలను ముందుకు తీసుకెళ్లడం వల్ల, 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ త్రి ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదుగుతుందనే నమ్మకం మరింత బలపడుతోంది.

# ఏపీలో సంచలనంగా మారిన ఐఏఎస్ అధికారి కూతురి ఆత్మహత్య

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2

ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన రాజేష్ నాయుడు అనే వ్యక్తితో 8 నెలల క్రితం ప్రేమ వివాహం, వివాదాల కారణంగా రెండు నెలల నుండి పుట్టింట్లో ఉంటున్న యువతి అత్తింటి వేధింపులు కారణమని యువతి తండ్రి ఆరోపణలు, ప్రేమ వివాహం ఇష్టం లేక యువతి తండ్రే హత్య చేశాడని భర్త ఆరోపణలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తాడేపల్లిలోని నవోదయ కాలనీలో నివాసం ఉంటూ, ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన రాజేష్ నాయుడు అనే వ్యక్తిని 8 నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్న ఏపీ ఎస్సీ కార్పొరేషన్ సెక్రటరీ చిన్న రాముడు కూతురు మాధురి సాహితి బాయి(27) అనే యువతి రెండు నెలల క్రితం భార్య భర్తల మధ్య మనస్పర్థలు రావడంతో తన కూతురిని తిరిగి ఇంటికి తీసుకువచ్చిన సదరు ఐఏఎస్ అధికారి ఈ క్రమంలో సాహితి బాయి నిన్న ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా, రాజేష్ నాయుడు వేధింపుల కారణంగా మనస్తాపంతో తన కూతురు ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేసిన చిన్న రాముడు మరోవైపు తన భార్య ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని, ఆమె గర్భవతిగా ఉందని, ఆమె తల్లిదండ్రులు ఆమెని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని రాజేష్ నాయుడు ఆరోపణలు తన భార్య మృతదేహం తనకు



అప్పగిస్తే తానే అంత్యక్రియలు చేసుకుంటానని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని నంద్యాల ఎస్పీకి వినతి పత్రం అందజేసిన రాజేష్ నాయుడు.

# చైతన్యమే డిజిటల్ అరెస్ట్ మోసాలకు విరుగుడు !

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్

డిసెంబర్ 2 డిజిటల్ అరెస్ట్ మోసాల కేసులను సీబీఐకి అప్పగిస్తూ సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా డిజిటల్ అరెస్టు పేరుతో లక్షల మందిని మోసం చేశారు. ఇంకా మోసం చేస్తూనే ఉన్నారు. మోసపోయిన వారిలో బాగా చదువుకున్న వారు ఉన్నారు. వ్యాపారస్తులు ఉన్నారు. ఎక్కువ మంది పెద్ద వాళ్లు ఉన్నారు. వేలకోట్లు వీరి వద్ద నుంచి గుంజుకున్నారు. ఈ మోసాలు అంతకంతకూ పెరిగిపోవడం.. కట్టడి చేయలేకపో వడంతో సుప్రీంకోర్టు రంగంలోకి దిగింది. కానీ ఇలాంటి మోసాలను అరికట్టాలంటే..రెండే మార్గాలు ఒకటి డేటా దుర్వినియోగం కాకుండా చూడటం.. రెండు ప్రజలను చైతన్యపరచడం.

డిజిటల్ అరెస్ట్ అనేదే లేదు - అయినా భయమే !

హఠాత్తుగా ఒకడు ఫోన్ చేస్తాడు. మీరు ఫలానా ఆర్డర్ పెట్టారు..అందులో డ్రగ్స్ వచ్చాయంటాడు. లేకపోతే మీ బిడ్డ కేసులో ఇరుక్కుందంటాడు. ఎలా చెబితే ఆ వ్యక్తి భయపడతాడో అలా చెబుతారు. డిజిటల్ అరెస్టు చేశామంటారు. ఎవరికీ చెప్పకుండా.. డబ్బులు బదిలీ చేయించుకుంటారు. ఎంత అంటే అతని వద్ద ఎంత ఉంది.. అతను అప్పటికప్పుడు ఎంత అప్పులు తీసుకురాగలడో కూడా అంచనా వేసుకుని అంతా పిండుకుంటారు. ఇలా రిటైరైనా



వారి వద్ద నుంచి.. వ్యాపారవేత్తల కుటుంబాల నుంచి కోట్లకు కోట్లు వసూలు చేశారు.

అసలు ఆ డేటా ఎలాచేరుతుంది ?

ఓ వ్యక్తిని డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం చేయాలనుకుంటే వారి మొత్తం సమాచారం.. మోసగాళ్ల వద్ద ఉంటోంది. ఫోన్ నెంబర్ , పిల్లల వివరాలు, ఆన్ లైన్ లో పెట్టిన ఆర్డర్లు, ఆర్థిక లావాదేవీలు ఇలా సమగ్ర సమాచారం ఉంటోంది. ఇదంతా వారి వద్దకు ఎలా చేరుతోందన్నది ప్రధానమైన ప్రశ్న. సరైన డేటా పాలసీ లేకపోవడం.. తప్పుడు పద్దతుల్లో డేటా అమ్ముకునే కంపెనీలు ఉండటంతోనే ఇది సాధ్యమవుతుంది. డార్క్ వెబ్ లో ఇలాంటి డేటాను అమ్ముతామని బహిరంగంగా ప్రకటనలు ఉంటూ ఉంటాయి. మోసగాళ్లకు ఇదే పెద్ద ఆయుధంగా మారింది.

డిజిటల్ అరెస్ట్ అనేదే లేదు - ప్రజా చైతన్యం ముఖ్యం

ఈ డిజిటల్ యుగంలో డేటాను సీక్రెట్స్ గా ఉంచుకోడం అంత తేలిక కాదు. మన చేతుల్లో లేదు. మన సీక్రెట్స్ అన్నీ మనం వాడే యాప్స్ చేతుల్లోఉంటాయి. వాళ్లు అమ్ముకుంటారు.దాన్ని అడ్డుకోలేం. అందుకే.. జరుగుతున్న మోసాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. తెలియని నెంబర్స్ నుంచి వీడియో కాల్స్ వస్తే అసలు లిఫ్ట్ చేయకూడదు. మామూలు కాల్స్ కూడా తెలియని నెంబర్స్ నుంచి వస్తే మాట్లాడకూడదు. పోలీసులు డిజిటల్ అరెస్టులు చేయరు. ఇలాంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెరిగితే.. సైబర్ మోసాలు తగ్గుతాయి.లేకపోతే సీబీఐ విచారణ చేసినా పెద్దగా మార్పు ఉండదు.

# దిల్లీ బయల్దేరిన సీఎం రేవంత్, డి.సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2

హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరిన సీఎం, డిప్యూటీ సీఎం రేపు ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం

# ఈ నెల 18న నెల్లూరు మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం.




నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 2

అవిశ్వాస తీర్మానానికి సంబంధించి ఈ నెల 18న సమావేశం. ఉత్తర్వులు జారీ చేసిన నెల్లూరు కలెక్టర్ హిమాన్షు శుక్లా. మొత్తం 54 మంది కార్పొరేటర్లలో టీడీపీకి 42 మంది మద్దతు.


# హైదరాబాద్‌లో మరోసారి ఐటీ దాడులు




హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2

వుడ్ బ్రిడ్జ్ హెూటల్ యజమాని ఇంట్లో సోదాలు హెూటల్ ఓనర్ అలీఖాన్‌ను విచారించిన అధికారులు గతంలో ఐటీ దాడులు జరిగిన హెూటళ్లతో సంబంధాలపై ఆరా ఇటీవలే షాగౌస్, పిస్తాహౌస్.. మెహఫిల్ రెస్టారెంట్ల యజమానుల ఇళ్లలో సోదాలు సోదాల్లో భారీగా నగదు గుర్తించిన ఐటీ అధికారులు

# ఢిల్లీ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం.




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2

పి ఎం ఓ పేరు 'సేవాతీర్థ్'గా మార్పు. రాజ్‌భవన్ పేరు 'లోక్‌భవన్'గా మార్పు.

# కర్ణాటకలో రసవత్తర రాజకీయం.. డీకే




హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2

శివకుమార్ ఇంటికి సీఎం సిద్ధ రామయ్య.. బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌కు వెళ్లిన సిద్ధ రామయ్య.. సీఎం పదవి కోరుతున్న డీకే శివకుమార్.. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అధిష్టానాన్ని కోరుతున్న శివకుమార్.. సీఎం పదవి వదులుకోడానికి సిద్ధంగా లేని సిద్ధ రామయ్య.. హైకమాండ్ ఆదేశాలతో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లు.. ఇటీవల సీఎం ఇంట్లో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌కు వెళ్లిన శివకుమార్

# సోనియా, రాహుల్‌పై కేసులు పెడితే భయపడేది లేదు సీఎం రేవంత్

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2

హైదరాబాద్‌సోనియా గాంధీ, రాహుల్‌లపై కేసులు పెడితే భయపడేది లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగాలు చేసిందని తెలిపారు. "ప్రైవేటు సంస్థల్లో పనిచేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవు. ఎప్పుడో మూతబడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో ఆర్థికంగా ఆదుకున్నారు. కాంగ్రెస్‌కు ఒక పత్రిక ఉండాలని నేషనల్ హెరాల్డ్ పత్రికను పునరుద్ధరించే ప్రక్రియ చేపట్టారు" అని గాంధీభవన్‌లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు.



# గంజాయి ఖైదీలతో కిక్కిరిసిన కేంద్ర కారాగారం

విశాఖ బ్యూరో : గంజాయి ఖైదీలతో విశాఖలోని కేంద్ర కారాగారం కిక్కిరిసింది. గంజాయి కేసుల్లో పట్టుబడిన వారిలో శిక్షపడిన వారు, విచారణ ఖైదీలు ఈ కారాగారంలో 1,100 మంది వరకూ ఉన్నారు. ఈ జైలు వాస్తవ సామర్థ్యం 914 మందేనని జైలు సూపరింటెండెంట్ ఎం.మహేష్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. అంతకుమించి ఇక్కడ గంజాయి ఖైదీలే ఉన్నారు. మిగతా ఖైదీలు సుమారు 400 మంది ఉన్నారు. డ్రగ్స్, గంజాయి రవాణాకు అడ్డాగా విశాఖ మారింది. చాక్‌లెట్స్, టాబ్లెట్ రూపంలో వీటి అమ్మకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. గంజాయి మత్తుకు యువత ఎక్కువగా బానిసవుతోంది. గంజాయిని, డ్రగ్స్‌ని బైకులపైనా, కారుల్లోనూ, బస్సుల్లో బ్యాగుల్లోనూ తీసుకొస్తూ పట్టుబడిన వారిలో యువకులే అధికంగా ఉంటున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన వారే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు చెందిన పలువురు ఈ స్మగ్లింగ్‌లో నిందితులుగా ఉన్నారు.

# టీటీడీ పరకామణి చోరీ కేసు రాజీపై నేడు హైకోర్టుకు నివేదిక.




**అమరావతి నివాస్ న్యూస్ డిసెంబర్ 2**

నేడు హైకోర్టుకు విచారణ నివేదికను సమర్పించనున్న సీఐడీ అధికారులు.. 35 రోజుల విచారణ ఆధారంగా నివేదిక రూపకల్పన. అప్పటి టీటీడీ పెద్దల పాత్రపై ఏం చెప్పారనే ఆసక్తి.. విచారణాధికారిగా సీఐడీ అదనపు డీజీ రవిశంకర్ అయ్యన్నార్ ను నియమించిన హైకోర్టు.

# మానవబాంబు అంటూ బెదిరింపు హైదరాబాద్ వస్తోన్న విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2**

మానవబాంబు ఉందంటూ బెదిరింపు రావడంతో ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. కువైట్ నుంచి హైదరాబాద్ వస్తోన్న విమానంలో ఈ భయానక ఘటన చోటుచేసుకుంది.

# పవన్ వ్యాఖ్యలు నన్ను బాధించాయి..




**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2**

పవన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి.. తెలంగాణ ప్రజల దిష్టి కాదు.. ఆంధ్రా పాలకుల వల్ల తెలంగాణ ప్రజలు ఫ్లోరైడ్ విషం తాగారు..

పవన్ క్షమాపణ చెప్పకపోతే.. ఒక్క సినిమా కూడా ఆడదు.. మంత్రిగా చెబుతున్నా.. ఒక్క థియేటర్‌లో కూడా సినిమా విడుదల కాదు.. చిరంజీవి సూపర్ స్టార్.. ఆయన మంచోడు.. రాజకీయ అనుభవం లేకే పవన్ ఇలా మాట్లాడుతున్నారు– మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

# ఫుడ్ పాయిజన్.. 15 మంది విద్యార్థులకు అస్వస్థత.. ఒకరి పరిస్థితి విషమం



**గద్వాల జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 2**

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్

అమరావతి బ్యూరో : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం విక్రయ పద్ధతిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సివిల్ సప్లై భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధాన్యం సేకరణ, అందుతున్న ఫిర్యాదులపై అధికారులతో సివిల్ సప్లై భవన్‌లో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1,77,934 మంది రైతుల నుంచి 11,93,743 మెట్రిక్ టన్నుల ధాన్యం తమ ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ఇందుకు సంబంధించి ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.2,830 కోట్లు జమ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఎటువంటి సమస్యలున్నా 1967 టోల్‌ఫ్రీ నెంబరును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెంబరు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. రైతులు ధాన్యం రిజిస్ట్రేషన్ సమస్యలు, టోకెన్ రావడంలో ఆలస్యం, మిల్లుల్లో తూకం సమస్యలు, ఎఫ్‌టిఒ పెండింగ్, రవాణా లేదా గోనె సంచుల కొరత వంటి వాటితో పాటు ఏదైనా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్లు ఆగిపోవడం వంటి సమస్యలన్నింటినీ టోల్ ఫ్రీ నెంబరుకు తెలియజేయవచ్చన్నారు.

# ఈ నెల 10 నుంచి రవాణా వాహనాల బంద్




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2**

రవాణా వాహనాలకు ఫిట్నెస్ చార్జీలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు నిరసనగా, సౌత్ ఇండియా మోటార్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ (SIMTA) దేశవ్యాప్త బంద్కు పిలుపునిచ్చింది. ఈనెల 10 నుంచి బంద్ పాటించాలని నిర్ణయించారు. 12 ఏళ్లు పైబడిన వాహన యజమానులు ఈబంద్లో పాల్గొంటారని, డిమాండ్ నెరవేరే వరకు ఇది కొనసాగుతుందని ఆలిండియా మోటార్ ట్రాన్స్పోర్ట్ కాంగ్రెస్ సౌత్ జోన్ ఉపాధ్యక్షుడు వైవీ ఈశ్వరరావు తెలిపారు.

# మూగ బాలుడిపై వీధి కుక్కల దాడి తీవ్ర గాయాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 2**

మన్సూరాబాద్ డివిజన్ పరిధి శివగంగ కాలనీలో 8 ఏళ్ల బాలుడిపై వీధి కుక్కలు దారుణంగా దాడి చేశాయి. సుమారు 15–20 కుక్కలు ఎగబడడంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రకాశం జిల్లాకు చెందిన తిరుపతిరావు, చంద్రకళ దంపతులు శివగంగకాలనీలో మూడేళ్లుగా అద్దెకు ఉంటున్నారు.

# నెల్లూరు లేడి డాన్...లేడీ డాన్ కామాక్షి ఇల్లు ధ్వంసం చేసిన స్థానికులు



**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 2**

ఆమె చేసిన అరాచకాలు, చిన్న వయస్సు పిల్లలకు గంజాయి అలవాటు చేసి వారి జీవితాలను నాశనం చేసిన లేడి డాన్ ఇళ్లను విసిగి చెందిన బాధిత తల్లితండ్రులు,మరియు స్థానికులు ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. నెల్లూరులోని ఆర్ డి టి కాలనీలో స్థానికులు లేడీ డాన్ కామాక్షికి చెందిన ఐదు ఇళ్లను ధ్వంసం చేశారు. కామాక్షి తమను అనేక ఇబ్బందులకు గురిచేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పెంచలయ్య హత్య కేసులో డిసెంబర్ 1న అరెస్ట్ అయిన ఆమెను తమ ప్రాంతానికి రానివ్వబోమని స్థానికులు హెచ్చరించారు. కామాక్షి ఇంటితో పాటు ఆమె అనుచరుల ఇళ్లను కూడా నేలమట్టం చేశారు.


# ఆసుపత్రి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

తాళ్లరేవు : ఆసుపత్రి అభివృద్ధిపై అధికారులు, అభివృద్ధి కమిటీ సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు సూచిం చారు. మంగళవారం ఆసుపత్రి అభివృద్ధితోపాటు, సమస్యలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన దష్టికి తీసుకొచ్చిన పలు సమస్యలపై చర్చించారు. శిథిలావస్థకు చేరుకున్న డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది కొరతను కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. వాటిని సద్విని యోగం చేసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందిం చాలని సూచించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ సునీత, వాకపల్లి సరోజినీదేవి, అత్తిలి బాబురావు, రోళ్ల చక్రవర్తి, నాయకులు టి.లక్ష్మణరావు, డి.వెంకటరమణ, వాడ్రేవు వీరబాబు, వాసంశెట్టి శ్రీనివాస్, వినోద్, గంజా సూరిబాబు, వాకపల్లి చిరంజీవి, కుడుపూడి దుర్గాప్రసాద్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామస్తులపై వరాల జల్లు కురిపిస్తున్న సర్పంచ్ అభ్యర్థులు

ఇంటింటికి 5 లక్షల బీమా, పెళ్లికి పుస్తె మెట్టెలు, ఉచిత అంబులెన్స్ లాంటి అనేక హామీలు ఇస్తున్న సర్పంచ్ అభ్యర్థులు తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, గ్రామ ప్రజలకు పోటాపోటీగా హామీలు ఇస్తున్న అభ్యర్థులు రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కొత్తపేట గ్రామంలో తనను సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రతి ఇంటికి రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా చేస్తానని హామీ ఇచ్చిన పనుల వనమ్మ నరసింహ యాదవ్ అనే అభ్యర్థి అయితే ఆ గ్రామంలో 700 ఇండ్లు ఉండగా, ప్రతీ ఇంటికి ఏడాదికి రూ.1200 ప్రీమియం కడితే, ఏడాదికి రూ.8.40 లక్షలు, ఐదేళ్లకు రూ.42.5 లక్షలు అవుతుందని తెలిపిన గ్రామస్తులు ఈ హామీతో పాటు తన మ్యానిఫెస్టోలో మొత్తం 15 హామీలు ప్రకటించిన సదరు అభ్యర్థి

ఆడబిడ్డ పుడితే బంగారు తల్లి పథకం కింద రూ.5 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్, ఆడబిడ్డ పెళ్లికి పుస్తె మెట్టెలు, అబ్బాయి వివాహానికి రూ.5,116 ఇస్తానని, ఊర్లో నెలకోసారి మెడికల్ క్యాంపు నిర్వహణ, శస్త్రచికిత్స అవసరం ఉన్నవారికి రూ.15వేల ఆర్థికసాయం, ఇల్లు కట్టుకునేవారికి స్లాబ్ వేసుకునే సమయంలో రూ.21వేలు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, బ్యాగులు, బూట్ల పంపిణీ, ఉన్నత చదువులకు ఆర్థిక సాయం, గ్రామంలో గ్రంథాలయం


भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA
BS 959110
Date :-26-11-2025
గుగులోతు జయపాల్ నాయక్ S/O బాలోజి [లేట్] గ్రా॥ గుడితండ, మం॥ తుంగతుర్తి, జి॥ సూర్యాపేట అను నేను తెలియజేయునది ఏమనగా!
విషయం:- గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నుకొనుట గురించి..

ఏర్పాటు, శివరాత్రి, శ్రీరామ నవమి, మొహరం సందర్భంగా ఊర్లో అన్నదానం, రంజాన్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు, గ్రామ భద్రత కోసం అన్ని వీధుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, దహన సంస్కారాలకు రూ.10వేలు, అంత్యక్రియల కోసం వైకుంఠ రథం ఏర్పాటు చేస్తానని తన మ్యానిఫెస్టో ద్వారా ప్రకటించిన సదరు అభ్యర్థి గద్వాల జిల్లా గట్టు మండలం సల్కాపరం గ్రామంలో తనను గెలిపిస్తే తాను అమలు చేసే 22 హామీలతో మేనిఫెస్టోను వంద రూపాయల బాండ్ పేపర్ మీద రాసిచ్చి, ఈ హామీలను అమలు చేయకపోతే పదవి నుండి తప్పుకుంటానని బాండ్ పేపర్లో పేర్కొన్న ఆంజనేయులు అనే సర్పంచ్ అభ్యర్థి అభ్యర్థులు కురిపిస్తున్న వరాల జల్లు కారణంగా, ఇచ్చే హామీల కారణంగా, వేలం పాట ద్వారా అనేక గ్రామాల్లో సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్న గ్రామస్తులు ఆదిలాబాద్ జిల్లాలో 22 మంది, నిజామాబాద్ జిల్లాలో 10 మంది, కామారెడ్డిలో 5 మంది, నిర్మల్ జిల్లాలో 8 మంది, ఖమ్మం జిల్లాలో 6 మంది, జనగామ జిల్లాలో 6, వరంగల్ జిల్లాలో 5 మంది, మహబూబాబాద్ జిల్లాలో 3 మంది, మహబూబ్‌నగర్ జిల్లాలో 2 మంది, ములుగు, భూపాలపల్లి జిల్లాలో ఒక అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామస్తులు నల్గొండ జిల్లా కొండమల్లెపల్లి మండలం చిన్న ఆడిశర్లపల్లి గ్రామంలో, గుర్రంపోడు మండలం ములకలపల్లి గ్రామంలో దేవాలయం నిర్మిస్తామని చెప్పిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలు.

# మార్చి 16 నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

డిసెంబర్ 2 తెలంగాణ రాష్ట్రంలో 2026 సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. మార్చి 13తో ఇంటర్మీడియట్ పరీక్షలు ముగియనున్న నేపథ్యంలో వెంటనే పదవ తరగతి పరీక్షలు చేపట్టేలా అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించారు. దీంతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు–2026ను మార్చి 16న ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.... స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ పలు వెర్షన్ లలో పరీక్ష టైమ్‌టేబుల్ సిద్ధం చేస్తుండడం వల్ల అధికారిక తేదీలు ప్రకటించడంలో ఆలస్యం జరుగుతోంది. ఈ సంవత్సరం ప్రభుత్వం కొత్త విధానాన్ని పరిశీలిస్తోంది. ప్రతి పరీక్ష మధ్య ఒకటి లేదా రెండు రోజుల విరా మం ఇవ్వడం, సీబీఎస్‌ఈ విధానంలా నిర్వహించడం వంటివాటిని పరిశీలిస్తోంది. ఇది గత సంవత్సరాలతో పోల్చితే పెద్ద మార్పే. ఎందు కంటే అప్పట్లో పలు పరీక్ష లు వరుసగా జరిగేవి. నిపుణుల సూచనలు, విద్యార్థుల స్ట్రెస్ విశ్లేషణ ఆధారంగా పరీక్షల మధ్య విరామం ఇవ్వాలని అధికారులు భావిస్తున్నారు. దీంతో విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవ్వడానికి సహాయపడుతుందని ఎడ్యుకేషన్



డిపార్ట్‌మెంట్ భావిస్తోంది... పరీక్ష షెడ్యూల్‌ను కొంచెం పొడిగించడం వల్ల విద్యార్థుల ఆందోళన తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రతి సబ్జెక్ట్ కు రివిజన్‌కు సమయం దొరికేలా చేస్తుందని చెబుతున్నారు.మరోవైపు, ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ ప్రారంభం అవుతాయి. మార్చి13న ఇంటర్ మెయిన్ సబ్జెక్టుల పరీక్షలు పూర్తవుతాయి. ఆ తర్వాత రెండు రోజుల విరామం ఇచ్చి మార్చి16 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభిం చాలని అధికారులు ప్రణాళికలు వేసుకున్నారు. అదే నెలలో ఉగాదితో పాటు శ్రీరామనవమి, రంజాన్, మహావీర్ జయంతి వంటి పండుగలు వస్తున్నాయి. దీంతో ఆ సమయాల్లో సెలవులు ఇస్తే విద్యార్థులు చదువుకునేం దుకు వీలుంటుందన ఆ మేరకు పరీక్షల టైమ్ టేబుల్‌ను రూపొందించి నట్లు తెలుస్తోంది

# నన్ను గెలిపిస్తే ఎకరం పొలం, ఇంటింటికీ మినరల్ వాటర్.. సర్పంచ్.. మజాకా...

ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 2 తెలంగాణలో సర్పంచ్ ఎన్నిక 2025ల జాతర మొదలైంది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా గురువారం నుంచి తొలివిడత నామినేషన్ల స్వీకరిస్తున్నారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. సర్పంచ్గా పోటీచేసే వాళ్ల తమ మేనిఫెస్టోలు ప్రకటిస్తూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. అయితే ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మూతాపురం గ్రామం నుంచి రావెళ్ల కృష్ణరావ్ అనే వ్యక్తి సర్పంచ్గా పోటీ చేస్తున్నాడు. ఈయన ప్రకటించిన మేనిఫెస్టో ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తనను గెలిపిస్తే ఎకరం భూమి, ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లిస్తానంటూ వరాల జల్లులు కురించాడు.

రావెళ్ల కృష్ణారవ్ మేనిఫెస్టోలోని హామీలు ఇవే

1. గ్రామంలోని వీరన్న స్వామి ఆలయం కోసం 1 ఎకరం భూమి విరాళంగా ఇస్తాను
2. నేను అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు అందరి ఇంటి పన్ను చెల్లిస్తాను



3. ఐదేళ్లు నేనే నల్లా బిల్లులు కడుతాను
4. గ్రామంలో ప్రతి నెల ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచిత మందులు పంపిణీ
5. గ్రామంలో ఉన్న ప్రతి దేవాలయానికి ఉత్సవాల కోసం రూ.50,000 ఆర్థిక సాయం
6. వినాయక చవితి సందర్భంగా అన్ని ఉత్సవ కమిటీలకు విగ్రహాలు ఉచితం